

పెద్దవంతెన సెంటర్లో ప్రత్యేక చెక్ పోస్టు

ప్రజాశక్తి - ఉండి


ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో ఉండి పెద్దవంతెన సెంటర్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్ పోస్ట్‌ను భీమవరం అడిషనల్ ఎస్‌పి ఎవి.సుబ్బరాజు ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికల్లో మద్యం, డబ్బు ప్రభావం చూపించకూడదనే ఉద్దేశంతో ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేక చెక్‌పోస్టుల్లో కార్లు, భారీ వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు. అడిషనల్ ఎస్‌పితో పాటు ఆకివీడు రూరల్ సిఐ ఎం.గీతా రామకృష్ణ, ఉండి ఎస్‌ఐ కె.గంగాధర్ రావు ఉన్నారు.


చెక్‌పోస్టులో తనిఖీలు చేస్తున్న పోలీసులు

కొనసాగిన ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - భీమవరం

ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భీమవరం కలెక్టరేట్ వద్ద కలెక్టరేట్ ఉద్యోగులు నాలుగో రోజు ఆదివారమూ నిరసన కొనసాగించారు. స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల్లో భాగంగా విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తేవాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని, ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని, సచివాలయాల్లో ఉద్యోగులకు లక్ష్యాలను తొలగించి పనిఒత్తిడి తగ్గించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారమయ్యేవరకూ జెఎసి అమరావతి ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శివకృష్ణ, పెద్దిరాజు, భార్గవ్, సుబ్బారావు, ఉద్యోగులు పాల్గొన్నారు.


నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

పగడ్బందీగా ఇంటర్ పరీక్షలు

కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు - 15 నుంచి ప్రారంభం - ఆర్ఐఒ కె.చంద్రశేఖర్‌బాబు

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 15 నుంచి ప్రారంభం కానున్నాయి. వీటి నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 106 కేంద్రాల్లో జంబ్లింగ్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి పరీక్షలు పగడ్బందీగా నిర్వహిస్తామని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేశామని ఉమ్మడి జిల్లా ఆర్ఐఒ కె.చంద్రశేఖరబాబు ప్రజాశక్తి ముఖాముఖిలో తెలిపారు. ఆయన చెప్పిన వివరాలు ఆయన మాటల్లోనే..





ప్రశ్న : ఇంటర్ పరీక్షలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

ఉమ్మడి జిల్లాలో 72,048 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో ప్రథమ సంవత్సర విద్యార్థులు 33,874 మంది, ద్వితీయ సంవత్సరం 38,174 మంది ఉన్నారు. ఆయా తేదీల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. అన్ని సెంటర్లలో తాగునీటి సదుపాయం కల్పించాం.

ప్రశ్న : పరీక్షలకు సంబంధించి ఎలాంటి నిబంధనలున్నాయి?

ప్రారంభ సమయం కంటే ఒక్కనిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు.

ప్రశ్న: పరీక్ష కేంద్రాల వద్ద ఇబ్బందుల పరిష్కారానికి ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

ఇంటర్ వార్షిక పరీక్షల్లో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలు తెలియజేయడానికి ఏలూరులోని ఆర్ఐఒ కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు 08812-230197 నంబరుకు ఫోన్ చేసి సమస్యలను తెలియజేయొచ్చు. లేదా కంట్రోల్ రూము ఇన్‌ఛార్జి జి.రత్నకిషోర్ 7032241842 నంబరుకు ఫోన్ చేసి సమస్యలను తెలపొచ్చు. పరీక్షలు పటిష్టంగా నిర్వహించడానికి ఆరు ఫ్లయింగ్, 12 సిట్టింగ్ స్క్వాడ్లను నియమించారు. వీటితోపాటు హైపవర్ కమిటీ (హెచ్‌పిసి), జిల్లా పరీక్షల కమిటీ (డిపిసి) సభ్యులు, డిఐఇఒలు, రెవెన్యూ అధికారులు ఆయా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తారు. మొత్తం 106 మంది ముఖ్య పర్యవేక్షకులు, 106 మంది విభాగాధికారులను నియమించారు.

ప్రశ్న : ప్రశ్న పత్రాలు జిల్లాకు చేరాయా?

ప్రశ్న పత్రాలు ఇప్పటికే జిల్లాకు చేరాయి. వీటిని పోలీసుశాఖ బందోబస్తు మధ్య భద్రపరిచారు. మొత్తం 30 స్టోరేజ్ పాయింట్లకు వీటిని తరలించే పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు.

ప్రశ్న: 144 సెక్షన్ ఎక్కడెక్కడ అమలు చేస్తున్నారు?

అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఆయా కేంద్రాలకు సమీపంలోని ఫొటోస్టాట్ దుకాణాలు, ఇంటర్నెట్ సెంటర్లను మూసివేయాలి. హాల్‌టికెట్ ఇవ్వకుండా ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేస్తుంటే కంట్రోల్ రూముకు సమాచారం ఇవ్వాలి.

ఎస్ఎఫ్ఐ భీమవరం పట్టణ ఉపాధ్యక్షులు మృతి

ప్రజాశక్తి - భీమవరం

ఎస్ఎఫ్ఐ భీమవరం పట్టణ ఉపాధ్యక్షులు ఎం.గౌతమ్ అనారోగ్యంతో ఆదివారం మతి చెందారు. తాడేపల్లిగూడేనికి చెందిన గౌతమ్ భీమవరం డిఎన్ఆర్ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇటీవల విజయవాడలో శస్త్ర చికిత్స చేయించుకున్న గౌతమ్ పరిస్థితి విషమించి మృతిచెందారు. విద్యార్థి దశ నుంచి ఎస్ఎఫ్ఐలో ఆయన ప్రముఖపాత్ర పోషించారు. గతంలో ఎయిడెడ్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారు. అలాగే పలుకళాశాల్లో పెరిగిన ఫీజులకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటాల్లో తనదైన పాత్రాన్ని పోషించారు. ఎస్ఎఫ్ఐ నిర్వహించిన పలు సేవాకార్యక్రమాల్లోనూ ఆయన ముందుండేవారు. ఆయన మృతికి ఎస్ఎఫ్ఐ జిల్లా, పట్టణ కమిటీలు సంతాపం తెలిపాయి. గౌతమ్ స్వగ్రామమైన తాడేపల్లిగూడెంలో జిల్లా అధ్యక్షులు పి.వాసు, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మోహన్‌సాయి పార్థీవదేహానికి ఎస్ఎఫ్ఐ జెండా కప్పి నివాళులర్పించారు. జిల్లా కమిటీ సభ్యులు భాను ప్రకాష్, పి.మోహిని, భీమవరం పట్టణ కార్యదర్శి టి.ప్రసాద్, ఉపాధ్యక్షులు పి.సుజిత, యు.వినోద్, ఎస్.లక్ష్మణ్, పట్టణ కమిటీ సభ్యులు సంతాపం తెలిపారు.


గౌతమ్ (ఫైల్ ఫొటో)


స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల్లో ..

ఓటుకు రూ.20 వేలు..!

- అధికార పార్టీ ఓటర్లకు డబ్బు పంపిణీ
- కొవ్వూరు నియోజకవర్గంలో గిఫ్టులు
- గెలుపుపై వైసిపిలో నెలకొన్న భయమే కారణమా..?
- నేడు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- ఐదు కేంద్రాల్లో పోలింగ్
- విధుల్లో 437 మంది పోలీసులు
- ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్
- ఓటు వేయనున్న1,105 మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు


ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

జిల్లాలో సోమవారం జరుగుతున్న రెండు స్థానాల స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేపట్టినట్లు తెలిసింది. అధికార పార్టీలో ఈ డబ్బు పంపిణీ కొనసాగింది. అధికారపార్టీకి చెందిన ఓటర్లకు రూ.20 వేలు చొప్పున పంపిణీ చేసినట్లు సమాచారం. ఎంఎల్‌ఎల పర్యవేక్షణలో డబ్బు పంపిణీ సాగినట్లు బహిరంగంగా ప్రచారం సాగుతోంది. అసంతృప్తిలో ఉన్న అధికార పార్టీకి చెందిన ఓటర్లు ప్రతిపక్షాలు బలపరిచిన అభ్యర్థికి ఓటువేసే అవకాశం ఉందన్న భయంతోనే అధికార పార్టీ డబ్బులు పంపిణీ చేసినట్లు సమాచారం. జిల్లాలో ఉన్న 1,105 మంది స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఓటర్లలో అధికార పార్టీకి 870 మంది స్థానిక ప్రజాప్రతినిధి ఓటర్లు ఉన్నారు. రెండుస్థానాలు ఏకగ్రీవంగా వైసిపికి దక్కే పరిస్థితి ఉంది. వైసిపి నుంచి పోటీలోకి దిగిన వంకా రవీంద్ర, జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్‌కు ఏ ఇబ్బంది ఉండదని తొలి నుంచి అంతా భావించారు. అనూహ్యంగా టిడిపి మద్దతుతో వీరవల్లి చంద్రశేఖర్, గోరింక దాసు, పసల వెంకటాచలం, దేవరపల్లి ఆదాం స్వతంత్ర అభ్యర్థులుగా రంగలోకి దిగారు. దీంతో పోటీ అనివార్యమైంది. ప్రధాన అభ్యర్థిగా వీరవల్లి చంద్రశేఖర్‌ను టిడిపి, జనసేనలు మద్దతు పలికాయి. దీంతో వైసిపి ఓట్లు చీలే అవకాశం ఉందని అంతా అంచనాలు వేస్తున్నారు. దీంతో వైసిపి నేతల్లో గుబులు మొదలైంది. స్థానిక ప్రజాప్రతినిధులకు మాక్ పోలింగ్ నిర్వహించి ఓటు ఎలా వేయాలన్నదానిపై అవగాహన సైతం వైసిపి కల్పించింది. తమకు ఓటు వేసినందుకు డబ్బులు ఇవ్వాలంటూ వైసిపి స్థానిక ప్రజాప్రతినిధులు డిమాండ్ చేసినట్లు శనివారం తెలిసింది. కనీసంగా ఓటుకు రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో డబ్బుల పంపిణీ చేయపోతే గెలుపోటములు తారుమారయ్యే అవకాశం ఉందనే భయం వైసిపి నేతల్లో నెలకొంది. దీంతో వైసిపి ప్రధాన నాయకులు రంగంలోకి దిగి వైసిపి ఓటర్లకు ఒక్కొక్కరికి రూ.20 వేలు చొప్పున పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఆదివారం సాయంత్రం నియోజకవర్గాలకు డబ్బులు చేరడం, ఎంఎల్‌ఎ పర్యవేక్షణలో పంపిణీ జరిగినట్లు తెలిసింది. కొవ్వూరు నియోజకవర్గంలో డబ్బులకు బదులు అంతే ఖరీదు చేసే గిఫ్టులు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. జెడ్‌పిటిసి సభ్యులు, ఎంపిటిసిలు, కార్పొరేటర్లు అని తేడా లేకుండా అందరికీ రూ.20వేలు చొప్పున ఇచ్చినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఓట్లు చీలే అవకాశం ఉందని ప్రతిపక్ష పార్టీలు అంచనా వేస్తున్నాయి.



నేడు పోలింగ్

స్థానిక ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన అన్నిఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. సోమవారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఐదు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. మొత్తం రెండు ఎంఎల్‌సి స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఏలూరు, జంగారెడ్డిగూడెం, భీమవరం, నరసాపురం, కొవ్వూరు డివిజన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రి బ్యాలెట్ బాక్సులను, బ్యాలెట్ పత్రాలను ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు ఆదివారం అందజేశారు. ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సోమవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ జరగనుంది. ఈ ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని 1,105 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఏలూరులో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 249 మంది, జంగారెడ్డిగూడెంలో 184 మంది, కొవ్వూరులో 242 మంది, నరసాపురంలో 229 మంది, భీమవరంలో 201 మంది స్థానిక ప్రజాప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతించబడవని అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రంలోకి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 14 రకాల గుర్తింపు కార్డుల్లో ఎదో ఒకటి ఓటర్లు తీసుకురావాల్సి ఉంది. గుర్తింపు కార్డు చూపించిన వారికి మాత్రమే ఓటు వేసేందుకు అనుమతిస్తారన్నారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ప్రతీపోలింగ్ స్టేషన్‌లో ఒక ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు ఇతర పోలింగ్ సిబ్బంది, ఒక మైక్రో ఆబ్జర్వర్, ఒక వెబ్ కాస్టర్ ఉంటారు. వారితోపాటు పోలింగ్ ఏజెంట్లు ఉంటారు. ఆయా పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కు వినియోగించుకునే వారి వివరాలను ప్రతీపోలింగ్ కేంద్రంలో ప్రదర్శిస్తారు. ఓటు వేసేవారిని ప్రతీ పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఎంపిడిఒలు, మునిసిపల్ కమిషనర్లు ధృవీకరించి పోలింగ్ కేంద్రంలోకి పంపుతారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.



పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది

ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలతో ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. వీరికి ప్రత్యేక ఎస్కార్ట్‌ను ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను జిల్లా ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ ఎం.సూర్యతేజ, ఏలూరు డిఆర్ఒ ఎవిఎన్ఎస్.మూర్తి, జెడ్‌పి సిఇఒ కె.రవికుమార్, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, ఏలూరు, జంగారెడ్డిగూడెం, భీమవరం ఆర్‌డిఒలు కె.పెంచల కిషోర్, డాక్టర్ ఝాన్సీరాణి, డి.రాజు, డిఎస్‌పిలు పైడేశ్వరరావు, కృష్ణంరాజు, ఏలూరు తహశీల్దారు బి.సోమశేఖర్ పర్యవేక్షిస్తున్నారు.

ఓటర్లు : మొత్తం 1,105 మంది. వీరిలో 856 మంది ఎంపిటిసిలు, 48 మంది జెడ్‌పిటిసి సభ్యులు, 180 మంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు 21 మంది ఉన్నారు.

పోలింగ్ సిబ్బంది : ఆరుగురు ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 12 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఆరుగురు ఇతర పోలింగ్ సిబ్బంది, ఏడుగురు మైక్రో అబ్జర్వర్లు, ఐదుగురు జోనల్ అధికారులు.

పోలీస్ బందోబస్తు : సుమారు 437 మంది డిఎస్‌పి స్థాయి నుంచి వివిధ స్థాయిల వరకూ ఎన్నికల బందోబస్తు పర్యవేక్షణ.

పోలింగ్ కేంద్రాలు

ఏలూరు, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, నరసాపురం, భీమవరం ఎంపిడిఒ కార్యాలయాల్లో మొత్తం ఐదు పోలింగ్ కేంద్రాలు.

జగనన్న ఇళ్లు ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి : సిపిఎం

తణుకు రూరల్:జగనన్న కాలనీ ఇళ్లు నాణ్యతగా, త్వరితగతిన ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని సిపిఎం వేల్పూరు గ్రామ కార్యదర్శి బళ్ల చినవీరభద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో ఎర్రనీలిగుంటలో జగనన్న కాలనీలను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ వేల్పూరు గ్రామానికి చెందిన పేద కుటుంబాలకు ఏడు కిలోమీటర్ల నుండి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న మండపాక పంచాయతీ పరిధిలోని ఎర్రనీలిగుంట ప్రాంతంలో రెండు చోట్ల ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.1.80 వేలు బేస్‌మెంట్‌కి ఈ మొత్తం సరిపోదన్నారు. కనీసం రూ.ఎనిమిది లక్షల నుండి రూ.10 లక్షల వరకూ లేనిదే ఇంటి నిర్మాణం పూర్తి కావడం లేదన్నారు. ఇంటి నిర్మాణాలు ఏమాత్రమూ నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా, కనీస సౌకర్యాల్లేకుండా తూతూ మంత్రంగా పిచ్చుక గూడు మాదిరిగా మొక్కుబడి నిర్మాణాలు చేయడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిఎం జగన్ పాదయాత్ర చేసిన సందర్భంలో పేదలకు ఇల్లు కట్టించి ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. జగనన్న కాలనీలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, పోశయ్య, రాంబాబు పాల్గొన్నారు.

యుటిఎఫ్ సీనియర్ నేత నరసింహమూర్తి మృతి

ప్రజాశక్తి - పాలకోడేరు

వేండ్ర గ్రామానికి చెందిన యుటిఎఫ్ సీనియర్ నేత యల్లమిల్లి నరసింహమూర్తి (86) అనారోగ్యంతో ఆయన స్వగృహంలో ఆదివారం మృతి చెందారు. నరసింహమూర్తి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సమయంలో యుటిఎఫ్ నాయకుడిగా ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేశారు. అప్పట్లో జరిగిన ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. అయితే వృద్ధాప్యం, గత కొంతకాలం నుంచి అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతున్నారు. అయితే పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచారు. యుటిఎఫ్ నేత నరసింహమూర్తికి భార్య సత్యవతి, నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. రెండో కుమారుడు వైఎస్ఎన్ మూర్తి సిఐటియు మండల కార్యదర్శిగా, సిపిఎం మండల నాయకులుగా పని చేస్తున్నారు. ముఖ్యంగా మూర్తి డెల్టా పేపర్ మిల్లు కార్మికుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన నిలబడి యాజమాన్యానికి వ్యతిరేకంగా హక్కుల సాధనకు విశేష కృషి చేశారు.


నరసింహమూర్తి (ఫైల్ ఫొటో)

సిపిఎం సంతాపం

యుటిఎఫ్ నేత నరసింహమూర్తి మృతి పట్ల సిపిఎం సంతాపం తెలిపింది. సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి గోపాలన్ నరసింహమూర్తి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుటిఎఫ్ నేతగా నరసింహమూర్తి ఉపాధ్యాయుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారని తెలిపారు. ఆయన మృతి బాధాకరమని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మండల కార్యదర్శి అశ్రియ్య, నాయకులు తాడి రామారావు, కడలి అప్పారావు, ఎస్.సుబ్బరాజు, దున్న మరియమ్మ, దున్న శాలిని నరసింహమూర్తి మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిషత్ అధ్యక్షులు భూపతి రాజు సత్యనారాయణ రాజు (చంటి రాజు), మాజీ ఎంపిపి పాల వెంకట చలపతిరామ, సర్పంచి కడలి నాగేశ్వరి వీరబాబు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు నరసింహమూర్తికి నివాళులర్పించారు.

సిపిఎం నేతల నివాళి



నూరుశాతం ఉత్తీర్ణతకు అదనపు తరగతులు

పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో విద్యాబోధన చేస్తున్నారు. ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.. ఉదయం, సాయంత్ర సమయాల్లో అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు.. వెనుకబడిన విద్యార్థుల పట్ల వ్యక్తి గత శ్రద్ధ చూపుతున్నారు.. పది పరీక్షల నేపథ్యంలో ప్రధానోపాధ్యాయులు ప్రజాశక్తితో మాట్లాడారు.


నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి..



పి.మహేష్‌బాబు, పాలకోడేరు హైస్కూల్ హెచ్‌ఎం

ఈ ఏడాది పక్కా ప్రణాళికతో పదో తరగతి విద్యార్థులకు బోధన చేశాం. నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారు. ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 28 మంది తెలుగు మీడియం, 24 మంది ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు హాజరుకానున్నారు. కోవిడ్ తనంతర పరిణామాలు, అనుభవాల దృష్ట్యా ఈ ఏడాది పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. ఎస్ఎ-1 పరీక్షల ఫలితాల ఆధారంగా విద్యార్థులను ఎ,బి, సి, డి గ్రేడ్లుగా విభజించి వారి స్థాయిని బట్టి 40 రోజుల ప్రణాళిక తయారుచేసి అమలు చేస్తున్నాం. సబ్జెక్టుల వారీగా ప్రశ్నాపత్రాలు తయారుచేసి పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నాం. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు భారతి ప్రతి విద్యార్థికీ అందించిన యుటిఎఫ్ టెస్ట్ పేపర్లను అదనపు అభ్యాసం కోసం ఉపయోగిస్తున్నాం. పేరెంట్స్ మీటింగ్ పెట్టి విద్యార్థులకు ఈ నెల రోజులు పౌష్టికాహారం అందించాలని వారికి ఏ విధమైన ఇంటి పనులు చెప్పకూడదని సూచించాం.

సబ్జెక్టుల వారీగా అదనపు తరగతులు..



కె.సాయి సూర్యనారాయణ రావు, హెచ్‌ఎం, పెనుమంట్ర

సబ్జెక్టుల వారీగా అదనపు క్లాసులు ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల ద్వారా పదో తరగతి విద్యార్థులు నూరుశాతం ప్రతిభ కనబర్చే విధంగా తీర్చిదిద్దుతున్నాం. తెలుగు మీడియం 35 మంది, ఇంగ్లీష్ మీడియం 45 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్నారు. గత ఏడాది కంటే మెరుగ్గా ఏడు సబ్జెక్టులకు 14 మంది ఉపాధ్యాయులు విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇంటి వద్ద కూడా సబ్జెక్టుల వారీగా చదివించాలని తల్లిదండ్రులకు సూచిస్తున్నాం. విద్యార్థులు ఈ ఏడాది నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యాబోధన చేస్తున్నాం.

ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేక శ్రద్ధ.. ★★★

పి.రామ లక్ష్మణమూర్తి, ఇన్‌ఛార్జి మండల విద్యాశాఖ అధికారి, పాలకోడేరు మండలం



పదో తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థీ ఉత్తీర్ణత సాధించే విధంగా నిరంతరం శ్రమిస్తున్నారు. మండలంలో 10 జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, ఒక ఎయిడెడ్ పాఠశాల ఉంది. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 553 మంది, ప్రయివేట్ పాఠశాలలకు చెందిన 93 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. పదో తరగతి పరీక్షల సమయం ఆసన్నమవుతున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థిపైనా ఉపాధ్యాయులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రుల కమిటీలతో సమావేశాలు నిర్వహించి వారిని అప్రమత్తం చేసి విద్యార్థుల పట్ల బాధ్యత మరింత పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతిరోజూ పాఠశాల ప్రారంభానికి ముందు, సాయంత్రం సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ఆదివారంతో పాటు సెలవు రోజుల్లో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నాం. ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 40 రోజుల ప్రణాళికను పటిష్టంగా అమలు చేస్తున్నాం. విద్యార్థులను సామర్థ్యానికి అనుగుణంగా మూడు గ్రేడ్లుగా విభజించి, ఉపాధ్యాయులు దత్తత తీసుకుని సబ్జెక్టుల్లో పట్టు సాధించే విధంగా బోధన సాగిస్తున్నారు. ఈ ఏడాది పరీక్ష ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తున్నారు.

సబ్‌ప్లాన్ నిధులు పూర్తిగా ఖర్చుచేయాలి

మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్ప రాజ్

ఉండి:రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి, సబ్‌ప్లాన్ నిధులు పూర్తిగా ఖర్చు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. ఆదివారం చెరుకువాడ పెదపేట యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన కమిటీ కార్యక్రమానికి ముందుగా బైక్ ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పుష్ప రాజ్ మాట్లాడుతూ దళితవాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల యువజన విభాగం అధ్యక్షులుగా ఏలూరి విజయబాబు, మాల మహానాడు చెరుకువాడ గ్రామ అధ్యక్షులుగా కొత్తపల్లి కృపారావు, ఉపాధ్యక్షులుగా కంకిపాటి విజయ్, ప్రధాన కార్యదర్శిగా కొర్రపాటి ఏసు, సహాయ కార్యదర్శిగా కరుణకుమార్, కార్యదర్శులుగా కుచ్చెనపల్లి జీవన్‌బాబు, కొత్తపల్లి ప్రేమ్, రమేష్, బుజ్జిబాబు తదితరులను నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నేతల సువర్ణ రాజు, బందెల ప్రమీల, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నన్నేటి నాగరాజు, జొన్నల వజ్రం పాల్గొన్నారు.

సాగరతీరం.. కోలాహలం

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని పేరుపాలెం బీచ్ వద్ద ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు ప్రత్యేక, ద్విచక్ర వాహనాల్లో ఉదయమే బీచ్‌కు చేరుకున్నారు. పలువురు సముద్ర కెరటాల్లో స్నానాలు చేశారు. చిన్నారులు ఒడ్డుకు కొట్టుకొస్తున్న కెరటాలతో, ఇసుక తెన్నెలపై ఆటలాడుకున్నారు. అనంతరం ఒడ్డున ఉన్న ఆలయాలను దర్శించుకుని సర్వే తోటలో సహపంక్తి భోజనాలు చేశారు.


సముద్రస్నానాలు చేస్తున్న పర్యాటకులు

నేడు స్పందన రద్దు

ప్రజాశక్తి - నరసాపురం

ఈనెల 13వ తేదీన ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ సందర్భంగా నరసాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసాపురం డివిజన్‌లోని అన్ని మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలల్లోనూ 'స్పందన' కార్యక్రమాన్ని సోమవారం రద్దు చేసినట్లు తెలిపారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి - పాలకొల్లు

ప్రతి వాహనదారుడూ హెల్మెట్ తప్పక ధరించాలని ఎస్ఐ సానబోయిన ముత్యాలరావు కోరారు. ఆదివారం పూలపల్లి రోడ్డులో హెల్మెట్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ వల్ల కలిగే ఉపయోగాలను ఆయన వివరించారు. హెల్మెట్ లేకపోతే ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలకు ప్రమాదం అన్నారు. ముందు జాగ్రత్తగా హెల్మెట్ తప్పక ధరించాలని కోరారు. ఈ సందర్భంగా హెల్మెట్‌లని రూ.500 తక్కువ ధరకు వాహనదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సూరిబాబు, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరం అభినందనీయం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ



శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ

గుండె వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ అన్నారు. ఆదివారం ఉదయం మెంటేవారి తోటలోని అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రం (సుందరయ్య భవనం)లో హైదరాబాద్‌కు చెందిన ఎస్ఎఐజి (శ్రీ లక్ష్మీ గాయత్రి హాస్పిటల్స్) ఆధ్వర్యంలో నిర్వహించిన గుండె వైద్య శిబిరాన్ని శివరామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాంత్రిక జీవనంలో నిత్యం ఒత్తిడికి గురవుతున్న సేవల్లో వంశపారంపర్యం గాను జీవన విధానంలోను ఎందరో గుండె సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అటువంటి వారికి, పేదలకు ఈ శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ముందుగా అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు మాట్లాడుతూ శేషవరం గ్రామానికి చెందిన దండు శివరామరాజు మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎస్ఎఐజిను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడం జిల్లా వాసులకు గర్వకారణం అన్నారు. ఎస్ఐజి హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జి.సుధీర్, కార్డియాలజిస్ట్ డాక్టర్ కవిత గుండె సమస్యలు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వందల మందికి ఇసిజి, ఎకో పరీక్షలు నిర్వహించి యాంజియోగ్రామ్‌లు, స్టెంట్లు, బైపాస్ సర్జరీలు చేయాల్సిన వారిని గుర్తించారు. ముందుగా వైద్యులు కమిషనర్ శివరామకృష్ణకు ఎకో ద్వారా గుండె పరీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా అల్లూరి సీతారామరాజు, షహీద్ భగత్ సింగ్ చిత్ర పటాల వద్ద అతిథులు నివాళులర్పించారు. వసుధ ఫౌండేషన్ కార్యదర్శి మంతెన కృష్ణంరాజు, కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు, కోఆర్డినేటర్ ఎంవి.రామరాజు, ఎస్ఎఐజి ప్రతినిధి రణదివే, అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం కన్వీనర్ వి.రాధాకృష్ణ పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయం కిటకిట

ప్రజాశక్తి - మొగల్తూరు

ముత్యాలపల్లిలోని బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం ఆదివారం యాత్రికులతో కిటకిటలాడింది. యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కానుకలు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దెందుకూరి రామకృష్ణంరాజు, ఛైర్మన్ కొల్లాటి రామారావు, ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

మావుళ్లమ్మకు 10 గ్రాముల బంగారం బహూకరణ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పట్టణంలోని మావుళ్లమ్మకు హైదరాబాద్‌కు చెందిన మానేపల్లి బాల శ్రీనివాస్ 10 గ్రాముల బంగారం విరాళంగా ధర్మకర్తల చేతులమీదుగా ఆదివారం అందజేశారు. బాల శ్రీనివాస్‌కు ఆలయ ప్రదనార్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త రామాయణం సత్యనారాయణ పాల్గొన్నారు.



పెంటపాడు : మాట్లాడుతున్న ఎంపిపి దాసరి హైమావతి



పెనుమంట్ర: కేక్‌కట్ చేస్తున్న ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసు రెడ్డి)

కొవ్వలి ఫౌండేషన్ సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి - నరసాపురం

సమాజంలో విద్య, వైద్య, ఉద్యోగ, సామాజిక, ఆధ్యాత్మిక, సేవా రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడుకు, ప్రతిభా రంగంలో ఉత్తమ సేవలందించిన రైల్వే శాఖలో జూనియర్ అసిస్టెంట్ అకౌంటెంట్‌గా ఉన్నత ఉద్యోగం సాధించిన అడబాల సతీష్‌కు జర్నలిస్టుల ఆధ్వర్యంలో స్థానిక అల్లూరి సత్యనారాయణరాజు సాంస్కృతిక కేంద్రంలో ఆదివారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్, రోటరీ క్లబ్, జర్నలిస్ట్ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాట్లాడారు. తిరుమాని నాగ మల్లేశ్వరావు అధ్యక్షత వహించగా, అల్లూరి సత్యనారాయణరాజు, సాంస్కృతిక కేంద్రం నిర్వాహకులు బాపిరాజు, బిజెపి మహిళా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్, కొట్ల రామ్ కుమార్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఘంటశాల బ్రహ్మాజీ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాజశేఖర్, సిపిఎం నాయకులు పొగాకు పూర్ణ నారాయణ రావు, సీనియర్ జర్నలిస్టులు మహా టివి ఆనంద్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అండే వెంకట కృష్ణ, చెన్నంశెట్టి నాగు, లయన్స్ క్లబ్ అల్లూరి బాబూరావు, సుబ్బారావు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ భూపతి నరేష్ పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి సన్నిధిలో విదేశీయులు

ప్రజాశక్తి - పాలకొల్లు

క్షీరా రామలింగేశ్వరస్వామిని ఆదివారం విదేశీయులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి ఘన స్వాగతం పలికి దగ్గరుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఛైర్మన్ కోరాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాలకొల్లుకు చెందిన నుండెల నారాయణరావు, బంధువులు, పంచారామ విశిష్టత తెలుసుకుని దర్శించుకొని ఆలయంలోని ప్రాచీన వైభవాన్ని మెచ్చుకున్నారని చెప్పారు.

In the Court of the Special Magistrate, Tanuku

C.C. 112/2019

Between:

Petitioner/ Complainant: తమ్మిశెట్టి వీరవెంకట సుబ్బారావు

మరియు

Respondents/ Accused: కలిశెట్టి శివకుమార్

నిందితుడు హాజరు నిమిత్తం సెక్షన్ 82 సి.ఆర్.పి.సి. ప్రకారం వేయించిన ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పై నెంబరు గ్రంధములో ముద్దాయి కలిశెట్టి శివకుమార్, తండ్రి: సత్యనారాయణ, నివాసం: కేరాఫ్ కలిశెట్టి సుబ్బలక్ష్మి, ఫ్లాట్ నెం. 203, ఎన్.ఎస్. ప్లాజా, థర్డ్ ఫ్లోర్, పాలంగి, ఉండ్రాజవరం, పూర్వం పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా వారికి ఎన్.బి.డబ్ల్యూ. వారంటు జారీ కాబడి పై నెంబరు కేసులో ఎన్.ఐ. యాక్టు సెక్షన్ 138 క్రింద కేసు నెం. సి.సి 112/2019 కేసులో నేరానికి పాల్పడినట్లు (లేదా నేరానికి పాల్పడినట్లు అనుమానించబడినారని) శ్రీ కోర్టు వారి ఎదుట ఫిర్యాదు చేయబడినది. మీపై అరెస్టు వారంటు జారీ చేయుటకు దారి తీసినది. సదరు వారంటు అమలు జరుపుటకు మీరు పరారిలో ఉన్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులపై **ది. 11-04-2023 సం॥రం తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.00 లకు** స్వయంగా గాని, ప్లీడరు ద్వారాగా గాని హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొన వలసినదిగాను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

G.VEER REDDY

Advocate for Petitioner/ Complainant

Tanuku | Tanuku

Date: | Cell: 9440607793

హామీల అమలు ఘనత జగన్‌దే

ఘనంగా వైసిపి ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

రాజకీయాల్లో విశ్వసనీయత, నమ్మకాన్ని పెంచింది నాడు వైఎస్ఆర్, నేడు ఆయన కుమారుడు జగన్మోహన్‌రెడ్డి అని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వైసిపి ఆవిర్భావ వేడుకలు ఎంఎల్ఎ ఆధ్వర్యంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున జరిగాయి. ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఇప్పటివరకు 99 శాతం అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే మాత్రమే దక్కిందన్నారు. రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా భీమవరంను తీర్చి దిద్దుతాననడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.

కాళ్ల : ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. పెదఅమిరంలో వైసిపి క్యాంపు కార్యాలయంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పివిఎల్ నరసింహరాజు, గోకరాజు రామరాజు పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం పివిఎల్, రామరాజు పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పివిఎల్ మాట్లాడుతూ వైసిపి బలోపేతానికి పార్టీ శ్రేణులు చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. టిటిడి మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు మాట్లాడారు.కార్యక్రమంలో ఎంపిపిలు పెన్మత్స శిరీష విశ్వనాథరాజు, భూపతి రాజు చంటిరాజు, ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, కటారి జయలక్ష్మి కేశవ, జెడ్‌పిటిసిలు యండగండి శీను, పచ్చిగోళ్ల సోమేశ్వరరావు పాల్గొన్నారు.

పెంటపాడు : వైసిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పెంటపాడు సర్పంచి తాడేపల్లి సూర్యకళ స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి ఎంపిపి దాసరి హైమావతి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 12 సంవత్సరాలవుతోందని, ఇది పేదల పార్టీ అని, కష్టపడిన కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. తొలుత తాడేపల్లి ఈశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రెడ్డి సూరిబాబు గ్రామ వైస్ ప్రెసిడెంట్ కొవ్వూరు ప్రసాద్‌రెడ్డి, వైసిపి నాయకులు తాడేపల్లి ప్రేమ్‌కుమార్, జామి కృష్ణ, దేవాబత్తుల బాబి, నల్లమిల్లి అంజిరెడ్డి రెడ్డి, పోలయ్య పాల్గొన్నారు.

ఆచంట :దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్ కుమార్ అన్నారు. ఆచంటలో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక రామేశ్వరస్వామి ఆలయం సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులను ఘనంగా సత్కరించారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సర్పంచి కోట సరోజినీ వెంకటేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు పిచ్చెట్టి సత్యనారాయణ, ఎంపిటిసి తప్పెట్ల విజయ్ కుమారి వెంకట్రావు, దేవస్థానం ఛైర్మన్లు పాల్గొన్నారు.

పెనుమంట్ర : నవరత్నాల ద్వారా ప్రతి కుటుంబానికీ జగన్ లబ్ధి చేకూరుస్తున్నారని ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసురెడ్డి) అన్నారు. గ్రామ అధ్యక్షుడు తేతలి సుధీర్ ఆధ్వర్యంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసురెడ్డి) కేక్ కట్ చేసి మాట్లాడారు. కుల, మతాలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్ పాలనలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ సేవలను క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు కర్రి గౌరీసుభాషిణి, వైస్ ఎంపిపి వాసంశెట్టి కిరణ్, రెండో వైస్ ఎంపిపి ఈది అనిత, సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

వీరవాసరం: వీరవాసరంలో వైసిపి గ్రామాధ్యక్షుడు నూకల కనకారావు ఆధ్వర్యంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బస్టాండ్ వద్ద నిర్వహించిన వేడుకల్లో పార్టీ మండల కన్వీనర్ గూడూరి ఓంకారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. రాయకుదురులో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు చికిలే మంగతాయారు, గెడ్డం భారతీ భాస్కరరావు, గొలగాని సత్యనారాయణ పాల్గొన్నారు.

పాలకొల్లు : జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక వైసిపి కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జెండాను ఆవిష్కరించి, వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద్ ప్రకాష్, గుణ్ణం నాగబాబు, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ, చిట్టూరి ఏడుకొండలు పాల్గొన్నారు.

పెనుగొండ: వైసిపి ఆవిర్భావ వేడుకలు మేడపాటి చంద్ర మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో డి.బాబూరావు, చిన్న రామరెడ్డి బాబి రెడ్డి, వెంట్రా భక్తి రఘునాథ్ బాబు పాల్గొన్నారు.

పోడూరు : వైసిపి ఆవిర్భావ దినోత్సవం పోడూరులో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జెడ్‌పి ఫ్లోర్ లీడర్ గుంటూరు పెద్దిరాజు, ఎంపిపి సబ్బితి సుమంగళి, సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, సర్పంచి శెట్టిబత్తుల సువర్ణరాజు, గుడాల చంటి పాల్గొన్నారు.

అత్తిలి : అత్తిలి వైసిపి కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచారు. వైఎస్ఆర్ చిత్రపటానికి నాయకులు నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ బుద్ధరాతి భరణి ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ, మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు మక్కా సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి :: నరసాపురం
ఓ.ఎస్.నెం. 288/2021

వాది:

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పాలకొల్లు, రిప్రెజెండెట్ బై బ్రాంచి మేనేజరు.

అండ్

ప్రతివాదులు:

1) వేముల శ్రీదేవి అండ్ 2 అదర్స్
2) వేముల అశ్విని కుమార్
3) ఆరెపల్లి రాధ

1) వేముల శ్రీదేవి, భర్త: అశ్విని కుమార్, డో.నెం. 25-11-14/1, సాయినగర్ కాలనీ, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.
2) వేముల అశ్విని కుమార్, తండ్రి: భాస్కరరావు, డో.నెం. 25-11-14/1, సాయినగర్ కాలనీ, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.
3) ఆరెపల్లి రాధ, భర్త: నటరాజన్, డో.నెం. 25-11-14/1, గగ్గిపర్రు విలేజ్, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

పైన నంబరు దావాలోని సమన్లు మీకు అమలు జరుపు నిమిత్తం ఎన్ని పరియాయములు కోర్టు ద్వారా పంపినప్పటికీ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు దావాలోని సమన్లు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా అమలు చేయటం అయినది. కాబట్టి మీరు **ది.31-03-2023 సం॥రం తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం గం॥10:30 ని॥లకు** స్వయంగా గాని, **ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీయొక్క వాదనను దాఖలు చేసుకొనవలెను.** లేని ఎడల మీకు వ్యతిరేకంగా తీర్మాణం జరుగును.

(బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్)

రాయవరపు వెంకట సూర్యనారాయణ

11-03-23. వాది తరుపు అడ్వకేట్, పాలకొల్లు.

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి.నెం. 3/2021

బిట్వీన్:

1) ముత్యాల మధు బాబు ***...పిటీషనరు/పిటీషనరు***

VS

పాటిబండ్ల సుదర్శన రావు వగైరాలు ***...రెస్పాండెంట్లు***

TO:

R-2: శ్రీ కాండ్రు శ్రీరామారావు, తండ్రి: అప్పారావు, డో.నెం.11-105, షాజహాన్ టిప్‌టాప్ స్ట్రీట్, సా॥ జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, ఏలూరు జిల్లా. JRGJCJC ***...2వ రెస్పాండెంటు***

పై నెంబరు ఇన్సాల్వెన్సీ పిటీషను కేసులో రెస్పాండెంటు /2వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు రిజిష్టరు పోస్టులోనూ మరియు శ్రీకోర్టు వారి ద్వారాను పంపించుచున్నప్పటికిని వాటిని మీరు తీసుకోకుండా ఉదేశ్యపూర్వకంగా నిలువరించు చున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం **ది.10-04-2023వ తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియచేసుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 10-04-2023

కొవ్వూరు, **కె.వి.వి.హరిమోహన్**

06-03-23. అడ్వకేట్, కొవ్వూరు.

ప్రకటన
మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి :: నరసాపురం
ఓ.ఎస్.నెం. 294/2021

వాది:

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పాలకొల్లు, రిప్రెజెండెట్ బై బ్రాంచి మేనేజరు.

అండ్

ప్రతివాదులు:

1) వేముల ప్రసాద్
2) వేముల వర్ధనరావు
3) వేముల బాలఫణి

1) వేముల ప్రసాద్, తండ్రి: వెంకటరత్నం, డో.నెం.5-14, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
2) వేముల వర్ధనరావు, తండ్రి: చిరంజీవి, డో.నెం.22-5-8, సాయినగర్ కాలనీ, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.
3) వేముల బాలఫణి, తండ్రి: ఎర్రయ్య, డో.నెం.22-5-8, సాయినగర్ కాలనీ, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

పైన నంబరు దావాలోని సమన్లు మీకు అమలు జరుపు నిమిత్తం ఎన్ని పరియాయములు కోర్టు ద్వారా పంపినప్పటికీ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు దావాలోని సమన్లు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా అమలు చేయటం అయినది. కాబట్టి మీరు **ది.29-03-2023 సం॥రం తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం గం॥10:30 ని॥లకు** స్వయంగా గాని, **ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీయొక్క వాదనను దాఖలు చేసుకొనవలెను.** లేని ఎడల మీకు వ్యతిరేకంగా తీర్మాణం జరుగును.

(బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్)

రాయవరపు వెంకట సూర్యనారాయణ

11-03-23. వాది తరుపు అడ్వకేట్, పాలకొల్లు.

మహారాజ శ్రీ తణుకు 2వ అడిషనల్ జుడీష్యల్ 1వ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జ కోర్ట్ వారి కోర్ట్‌లో
ఒ.యస్.నెం. 270/2022

బిట్వీన్:

గుర్రాల దుర్గ **...వాది**

అండ్

శ్రీమతి కంచ సీతా మహాలక్ష్మి అండ్ వగైరా **...ప్రతివాదులు**

శ్రీమతి తోట మందవతి, తండ్రి: వీర్రాజు, 32 సం॥లు, ఫిమేల్, డో.నెం.7-23, ముస్లింస్ వారి స్ట్రీట్, రేలంగి, ఇరగవరం మండలం, వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ తణుకు 2వ జుడీష్యల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధి.

వాది దాఖలు చేసిన ప్రకటన

పై నెంబర్ గ్రంధంలో వాది, మిమ్ములనే 7వ ప్రతివాది చూపించి దావా దాఖలు చేయగా శ్రీ కోర్ట్ వారు మీకు నోటీస్ ఆర్డర్ వేయగా, మీరు కావాలని అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్ట్ వారు మీకు నోటీస్ అమలు నిమిత్తం పేపర్ ప్రకటన ద్వారా నోటీస్ ఆర్డర్ వేసినారు. కావున **మీరు 20-03-2023 వ తేదిన ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్ట్ వారి ముందు మీరు స్వయముగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీకు ఏమైన ఆక్షేపణలు వున్న తెలియచేసుకొనవలెను.** లేనిచో మీ పరోక్షమున పై కోర్ట్ వారు తీర్మానం చేయుదురని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

ఐనంపూడి కామేశ్వర రావు,

తణుకు, **ఐనంపూడి శ్రీదేవి కృష్ణ వేణి,**

10-03-2023. అడ్వకేట్, తణుకు.

క్రికెట్ పోటీల విజేత.. సూపర్ సర్వేయర్స్

ప్రజాశక్తి - కాళ్ల



కప్ అందుకుంటున్న సూపర్ సర్వేయర్స్ జట్టు

మండలంలోని సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఎంప్లాయీస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో సర్వేయర్స్, డిజిటల్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, ఆర్‌బికె సిబ్బంది కలిసి నాలుగు టీములుగా ఏర్పడి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌కు మూడేళ్లుగా బహుమతిని దొడ్డనపూడి కంప్యూటర్ ఆపరేటర్ ఆరేటీ రమేష్ అమ్మపేరున ఆరేటి నాగమణి జ్ఞాపకార్థం అందజేస్తున్నారు. ఆదివారం ఫైనల్ క్రికెట్ మ్యాచ్‌లో సూపర్ సర్వేయర్స్ విజేతలుగా నిలిచారు. వెల్ఫేర్ అండ్ ఆర్‌బికె సిబ్బంది రన్నర్స్‌గా నిలిచారు. ఈ టోర్నమెంటుకు ఆర్గనైజేషన్‌గా ఇంజినీరింగ్ అసిస్టెంట్ శ్రీనివాస్, డిజిటల్ అసిస్టెంట్ నాగబాబు, పంచాయతీ సెక్రటరీ వాసు, ఫిషరీస్ అసిస్టెంట్ తిరుమాని సత్యనారాయణ వ్యవహరించారు.

బండి సీబుక్ పోయినది

నా క్లయింటు అయిన పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, శృంగవృక్ష గ్రామం, డో.నెం.5-103రు కాపురస్తులు **ముదునూరి సుబ్బరాజు గారి భార్య ముదునూరి సత్యజ్యోతి లక్ష్మి,** వయస్సు 64 సం॥లు గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది.

నా క్లయింటు అయిన ముదునూరి సత్యజ్యోతి లక్ష్మి గారు AP 31 AL 5522 నెంబరు గల Honda Activa Motor Cycle ని కలిగియున్నారు. నా క్లయింటు ది.25-02-2023 సం॥రం తేదీన శృంగవృక్షం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి పనిమీద వెళ్తుండగా మార్గమధ్యలో సదరు నా క్లయింటు యొక్క AP 31 AL 5522 నెంబరు గల మోటారు సైకిల్‌కి సంబంధించిన ఒరిజినల్ సీబుక్ పడిపోయినది. నా క్లయింటు సదరు ఒరిజినల్ సీబుక్ పోగొట్టుకొనియున్నారు. నా క్లయింటు మరలా మార్గ మధ్యములోనూ, పరిసర ప్రాంతాలలోనూ వెతికినారు. అయిననూ దొరకలేదు. ఎవ్వరికైనా దొరికిన ఎడల నా క్లయింటు అయిన ముదునూరి సత్యజ్యోతి లక్ష్మి గారి అడ్రసుకు గాని, వారి సెల్ నెంబరు 79012 61027 రుకు గాని తెలియపర్చగలరు.

బొక్కా చంద్రశేఖరరావు

అడ్వకేట్ & నోటరీ, తాలూకా ఆఫీసు ఎదురుగా, భీమవరం-534201, ప॥గో॥జిల్లా. సెల్: 94911 72663

పెదమల్లం పర్యాటక అతిథి గృహం పరిశీలన



పెదమల్ల పర్యటక కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - ఆచంట

మండలంలోని పెదమల్లం పర్యాటక అతిథి గృహాన్ని, పరిసర ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెదమల్లం పర్యాటక అతిథి గృహానికి పూర్వ వైభవం తీసుకురావాలని, అందుకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని తెలిపారు. విద్యుత్, తాగునీటి సదుపాయం, మౌలిక వసతులు పునరుద్ధరించాలన్నారు. ఒక వెల్నెస్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసి పర్యాటకులకు ఆహ్లాదంతో పాటు, చక్కటి ఆరోగ్య అలవాట్లు కలిగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టరు వెంట ఇన్‌ఛార్జి జిల్లా జాయింటు కలెక్టరు ఎం.సూర్యతేజ, జిల్లా టూరిజం అధికారి ఎమ్‌డి హెచ్ మెహర్ రాజ్, రీజనల్ డైరెక్టర్ వి.స్వామినాయుడు పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి :: నరసాపురం
ఓ.ఎస్.నెం. 348/2021

వాది:

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పాలకొల్లు, రిప్రెజెండెట్ బై బ్రాంచి మేనేజరు.

అండ్

ప్రతివాదులు:

1) వేముల రాజేశ్వరరావు
2) వేముల ప్రసాద్
3) పజ్జూరి వీరమణి

1) వేముల రాజేశ్వరరావు, తండ్రి: వెంకటరత్నం, డో.నెం.5-38/ఎ, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
2) వేముల ప్రసాద్, తండ్రి: వెంకటరత్నం, డో.నెం.5-14, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
3) పజ్జూరి వీరమణి, భర్త: శ్రీనివాసరావు, డో.నెం.22-5-6, సాయినగర్ కాలనీ, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

పైన నంబరు దావాలోని సమన్లు మీకు అమలు జరుపు నిమిత్తం ఎన్ని పరియాయములు కోర్టు ద్వారా పంపినప్పటికీ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు దావాలోని సమన్లు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా అమలు చేయటం అయినది. కాబట్టి మీరు **ది.31-03-2023 సం॥రం తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం గం॥10:30 ని॥లకు** స్వయంగా గాని, **ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీయొక్క వాదనను దాఖలు చేసుకొనవలెను.** లేని ఎడల మీకు వ్యతిరేకంగా తీర్మాణం జరుగును.

(బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్)

రాయవరపు వెంకట సూర్యనారాయణ

11-03-23. వాది తరుపు అడ్వకేట్, పాలకొల్లు.

In the Court of the Special Magistrate, Tanuku

C.C. 118/2019

Between:

Petitioner/ Complainant: గొట్టుముక్కల త్రినాధ్

మరియు

Respondents/ Accused: కలిశెట్టి శివకుమార్

నిందితుడు హాజరు నిమిత్తం సెక్షన్ 82 సి.ఆర్.పి.సి. ప్రకారం వేయించిన ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పై నెంబరు గ్రంధములో ముద్దాయి కలిశెట్టి శివకుమార్, తండ్రి: సత్యనారాయణ, నివాసం: కేరాఫ్ కలిశెట్టి సుబ్బలక్ష్మి, ఫ్లాట్ నెం. 203, ఎన్.ఎస్. ప్లాజా, థర్డ్ ఫ్లోర్, పాలంగి, ఉండ్రాజవరం, పూర్వం పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా వారికి ఎన్.బి.డబ్ల్యూ. వారంటు జారీ కాబడి పై నెంబరు కేసులో ఎన్.ఐ. యాక్టు సెక్షన్ 138 క్రింద కేసు నెం. సి.సి 118/2019 కేసులో నేరానికి పాల్పడినట్లు (లేదా నేరానికి పాల్పడినట్లు అనుమానించబడినారని) శ్రీ కోర్టు వారి ఎదుట ఫిర్యాదు చేయబడినది. మీపై అరెస్టు వారంటు జారీ చేయుటకు దారి తీసినది. సదరు వారంటు అమలు జరుపుటకు మీరు పరారిలో ఉన్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులపై **ది. 11-04-2023 సం॥రం తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.00 లకు** స్వయంగా గాని, ప్లీడరు ద్వారాగా గాని హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొన వలసినదిగాను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

G.VEER REDDY

Advocate for Petitioner/ Complainant

Tanuku | Tanuku

Date: | Cell: 9440607793

మహారాజ శ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్‌లో
ఈ.పీ.నెం.11 of 2021

IN ఒ.యెస్.నెం.158 of 2012

బిట్వీన్:

కోనాల సతీష్ **...డి.హెచ్.ఆర్**

అండ్

గూడూరి వెంకట నరసమ్మ అండ్ అదర్స్ ***...జె.డి.ఆర్స్***

2) గూడూరి శ్రీను, తండ్రి: లేట్ వీరబ్రహ్మం, హిందూ, పురుషుడు, ప్రవేట్ Employee, ఆర్/ఓ: జూత్తిగా, పెనుమంట్ర మండలం.
3) గూడూరి వీరాజు, తండ్రి: లేట్ వీరబ్రహ్మం, హిందూ, పురుషుడు, ప్రవేట్ Employee, ఆర్/ఓ: జూత్తిగా, పెనుమంట్ర మండలం.
4) గూడూరి పార్వతి, తండ్రి: లేట్ వీరబ్రహ్మం, హిందూ, మేల్, ఆర్/ఓ: జూత్తిగా, పెనుమంట్ర మండలం.
5) గూడూరి సూరమ్మ, తండ్రి: లేట్ వీరబ్రహ్మం, హిందూ, స్త్రీ, ఆర్/ఓ: జూత్తిగా, పెనుమంట్ర మండలం, పశ్చిమ గోదావరి డిస్ట్రిక్ట్ తణుకు సబ్ కోర్ట్ జడ్జి కోర్ట్ పరిధి.

డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ప్రకటన

పై నెంబర్ గ్రంధంలో డి.హెచ్.ఆర్. మిమ్ముల అందరినీ 2 తో 5 జె.డి.ఆర్స్. చూపించి ఈ.పి. దాఖలు చేయగా శ్రీ కోర్ట్ వారు మీకు నోటిస్ ఆర్డర్ వేయగా, మీరు కావాలని అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్ట్ వారు మీకు నోటిస్ అమలు నిమిత్తం పేపర్ ప్రకటన ద్వారా నోటిస్ ఆర్డర్ వేసినారు. కావున **మీరు 31-03-2023 వ తేదిన ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్ట్ వారి ముందు మీరు స్వయముగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీకు ఏమైన ఆక్షేపణలు వున్న తెలియచేసుకొనవలెను.** లేనిచో మీ పరోక్షమునా పై కోర్ట్ వారు తీర్మానం చేయుదురని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

ఐనంపూడి కామేశ్వర రావు,

తణుకు, **ఐనంపూడి శ్రీదేవి కృష్ణ వేణి,**

10-03-2023. అడ్వకేట్, తణుకు.

అన్నా క్యాంటీన్ వద్ద అన్నదానం

అత్తిలి :తణుకు మాజీ ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం అన్నా క్యాంటీన్ వద్ద అన్నదానం చేశారు. అత్తిలికి చెందిన కూరేని వెంకట శ్రీనివాస పేదలకు అన్నదానం నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆధినారాయణరావు, ఆల్తి సత్యనారాయణ, పూతినీడి శ్రీనివాసు, కేతా సత్యనారాయణ, గణేష్ పాల్గొన్నారు.

మొగల్తూరులో అన్నదానం

మొగల్తూరు:మండల కేంద్రంలోని కోటలో నిర్వహించేసి మల్లి మహాలక్ష్మమ్మ ఆలయ ప్రాంగణంలో ఆదివారం భారీ సమారాధన చేశారు. వారం రోజులుగా అమ్మవారికి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జాతర ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు, టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



దట్టంగా కురుస్తున్న మంచు

కమ్మేసిన మంచు..

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఆదివారం తెల్లవారుజామున మండలంలో మంచు దట్టంగా కమ్మేసింది. ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకూ మంచు ప్రభావం ఎక్కువ కనిపించింది. తెల్లవారుజామున వ్యాయామం చేసుకునే వారికి ఆహ్లాదకరమైన వాతావరణ అయినప్పటికీ పెనుమంట్ర, పొలమూరు, మాముడూరు, సోమరాజు ఇల్లింద్రపర్రు, మార్టేరుతో పాటు పలు గ్రామాల్లో మంచు ప్రభావం ఎక్కువగా కనిపించింది.